క్లుప్తంగా

యాదవ సంక్షేమ వేదిక అధ్యక్షుడిగా విక్రమ్‌కుమార్



జి. విక్రమ్‌కుమార్

కర్నూలు(అర్బన్): నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం యాదవ సంక్షేమ వేదిక అధ్యక్షుడిగా జి. విక్రమ్‌కుమార్‌ను ఎంపిక చేసినట్లు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వరుణ్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆ సంఘం కార్యాలయంలో కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవుల సమస్యలు పరిష్కరించి రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు తగిన సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మధు యాదవ్, శేషు యాదవ్, మహేంద్ర యాదవ్, రమేష్ యాదవ్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు

కర్నూలు(సెంట్రల్): ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టీఎం రమేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం కలెక్టరేట్ ఎదుట ఆ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మాదిగల చిరకాల కోరికను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆమోదించాలన్నారు.కార్యక్రమంలో నాయకులు గోవిందు, ప్రసాదు, మాదాపురం గిడ్డయ్య, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



మాట్లాడుతున్న ఎండీ అంజిబాబు

కర్నూలు(సెంట్రల్): జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండీ అంజిబాబు డిమాండ్ చేశారు. ఆదివారం కార్మిక, కర్షక భవన్‌లో సంఘం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించే పద్ధతికి స్వస్తి చెప్పాలన్నారు. రాజకీయ నాయకులు తమ సొంత ప్రయోజనాల కోసం ఉద్యోగులను బలి చేయడం సరికాదన్నారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ల నూతన జిల్లా కమిటీ ఎన్నిక ఎన్నుకున్న ట్లు ఆయన వివరించారు. కమిటీ గౌరవాధ్యక్షుడిగా ఎండీ అంజిబాబు, జిల్లా కార్యదర్శిగా వీరేష్‌గౌడ్, అధ్యక్షుడిగా రాజునాయక్, ఉపాధ్యక్షులుగా వీరన్న, గిడ్డయ్య, సహాయ కార్యదర్శులుగా గోపాలకృష్ణ, నవీన్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యులుగా మధు, సుంకన్న, ఆనంద్, ఆది, లక్ష్మీనారాయణరెడ్డి, హనుమంతులను ఎన్నుకున్నట్లు ఆయన వివరించారు.

ముగిసిన ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ వర్క్‌షాపు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఏ గఫూర్

కర్నూలు(సెంట్రల్): నగరంలో రెండు రోజులుగా జరుగుతున్న ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్) రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ ముగిసింది. ఆదివారం ఉదయం పాతబస్తీలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ మండపంలో జరిగిన ముగింపు సభకు సీఐటీయూ జాతీయ కార్యదర్శి ఎంఏ గఫూరు, ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ కార్యదర్శి ముజఫర్ అహ్మద్, కోశాధికారి శ్రీనివాసులు, కమిటీ సభ్యుడు దుర్గారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఏ గఫూరు మాట్లాడుతూ..ట్రాన్స్‌పోర్టు రంగం అత్యంత ప్రాధ్యాత కలిగిన సెక్టార్ అన్నారు. అయితే కేంద్రం ప్రభుత్వం ఈ సెక్టార్‌పై కక్షసాధింపు చర్యలతో కుదేలవుతోందన్నారు. వేలాదిమంది కార్మికులు రోడ్డు పడుతున్నారన్నారు.

ఎస్పీ బాలుకు నివాళి

కర్నూలు కల్చరల్: సినీ రంగంలో ఘంటసాల తర్వాత ఆ స్థానాన్ని భర్తీ చేసిన ఘనత ఎస్పీ బాల సుబ్రమణ్యానికే దక్కుతుందని టీజీవీ కళాక్షేత్రం అధ్యక్ష, కార్యదర్శులు పత్తిఓబులయ్య, మహమ్మద్ మియా అన్నారు. ఆదివారం ఎస్పీ బాల సుబ్రమణ్యం వర్ధంతి సందర్భంగా పీజీ జోసెఫ్ ఆధ్వర్యంలో టీజీవీ కళాక్షేత్రంలో సురాగం సంగీత విభావరి నిర్వహించారు. బాలు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమానికి లక్ష్మయ్య జోసెఫ్, శంకర్, ఖాజావలి, రాము, అరుణ్ భాస్కర్, రఘు, సోముతో పాటు, రజని, ప్రియాంక, లలిత, పింకి తదితరులు పాల్గొన్నారు.



కొండారెడ్డి బురుజు దగ్గర పూల కొనుగోలు



సీక్యాంపు సెంటర్‌లో కొనుగోలు సందడి



వెలగపండ్లు, చెరుకు గడలు కొనుగోలు దృశ్యం

వినాయకుడొచ్చాడు

చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా జరుపుకునే వేడుక వినాయక చవితి. విఘ్నాలు తొలగించే వినాయకుడిని భక్తి శ్రద్ధలతో పూజించి దీవెనలు అందుకునేందుకు భక్త కోటి సిద్ధమైంది. ఇప్పటికే వాడవాడలో గణనాథులను ఏర్పాటు చేసేందుకు మండపాలను రంగురంగు కాగితాలు, విద్యుత్‌దీపాలతో అలంకరించారు. కర్నూలు నగరంలో ఒకరోజు ముందే చవితి సందడి మొదలైంది. పాతబస్టాండ్, పెద్దమార్కెట్, సీక్యాంప్, మద్దూరు నగర్, చౌరస్తా తదితర ప్రాంతాలు గణనాథుల విగ్రహాలు, పూజా సామగ్రి కొనుగోళ్లతో కిటకిటలాడాయి.

–సాక్షి ఫొటో గ్రాఫర్, కర్నూలు



భలేగున్నాడు బుజ్జి గణనాథుడు.....



మద్దూరు నగర్‌లో చిట్టి గణపతులు..



ప్రతిష్ఠించేందుకు భారీ వినాయకుడిని తరలిస్తున్న దృశ్యం



సీక్యాంపు సెంటర్‌లో మట్టి గణేష్ విగ్రహాలను కొనుగోలు చేస్తున్న భక్తులు

మట్టి 'ఘన'నాథుడు

కర్నూలు కల్చరల్: వినాయక చవితిని పురస్కరించుకొని నగరంలోని తుంగభద్ర నది తీరంలో 56 అడుగుల భారీ మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శ్రీలక్ష్మీ నరసింహ స్వామి గణేష్ ఉత్సవ కమిటీ కల్యాణ్ బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఈ విగ్రహాన్ని కోల్‌కతాకు చెందిన 11 మంది కళాకారులు మూడు నెలలు శ్రమించి తీర్చిదిద్దారు. విగ్రహం తయారీకి సుమారు రూ. 30 లక్షల ఖర్చు అయినట్లు ఉత్సవ సమితి ప్రతినిధులు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నాలుగు సంవత్సరాల నుంచి వీరు భారీ మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ ఏడాది 56 అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం నుంచి 11 రోజుల పాటు ఈ గణనాథుడికి పూజలు చేసి ప్రతిష్ఠించిన చోటే నిమజ్జనం చేయనున్నారు.



తుంగభద్ర నదీ తీరంలో 56 అడుగుల మట్టి వినాయక విగ్రహం

పర్యావరణహిత గణపతి

కర్నూలు(సెంట్రల్): మట్టి వినాయకులతో పర్యావరణహిత వినాయక చవితి జరుపుకోవాలని నగర మేయర్ బీవై రామయ్య ప్రజలకు సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలు, వివిధ రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలతో పర్యావరణానికి హాని కలుగుతుందని వివరించారు. ఆదివారం సీక్యాంపులోని టీటీడీ కల్యాణమండపం ఎదుట కాలుష్యనియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఉచితంగా మట్టితో తయారు చేసిన విగ్రహాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నగర మేయర్ పూజ చేసి ప్రారంభించారు. సుమారు 5 వేల విగ్రహాలను ప్రజలకు అందించినట్లు కాలుష్య నియంత్రణ మండలి రీజినల్ ఎన్విరాన్‌మెంట్ ఇంజినీరు బీవై మునిప్రసాదు తెలిపారు. కార్యక్రమంలో అనలిస్టు గణేష్ పాల్గొన్నారు.



మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు అందజేస్తున్న మేయర్ బీవై రామయ్య

పథకాలను సద్వినియోగం చేసుకోండి

- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

కర్నూలు(రాజ్‌విహార్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హత ఉన్న ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన స్థానిక 23వ వార్డులో మున్సిపల్, సచివాలయ సిబ్బందితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శ్రీరామ్ నగర్ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నవరత్నాల ద్వారా తీసుకొచ్చిన పథకాలను అర్హులు సమీపంలోని సచివాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పార్టీ నాయకులు సుచిత రాణి, సునిల్, ఏసన్న, గిరిధర్, ప్రవీణ్, బలరాం, మద్దిలేటి, అరుణ్, అజయ్, వలి, రఫీక్, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

ప్రశాంతంగా పండుగలు జరుపుకోవాలి

నగర ప్రజలు మిలాదున్ నబీ, వినాయక చవితి పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక పాతబస్తీలోని తన కార్యాలయంలో మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు నగరం సర్వమత సమ్మేళనం అని, ఇక్కడ ఉండే ప్రజలు ఒకరి మతాలను మరొకరు గౌరవించుకుంటారన్నారు. ఈ నెల 28వ తేదీన మిలాదున్ నబీ, వినాయక నిమజ్జనం ఉందని, ఆ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మిలాద్ కమిటీ పెద్దలు సయ్యద్ నూరుల్ హుసేన్ సాహెబ్, దాదాబాషా సాహెబ్, షఫీపాషా సాహెబ్, అత్తర్ పాషా, నూరుల్లా ఖాద్రీ, కార్పొరేటర్ యూనుస్ బాషా, పార్టీ నాయకులు మెయిన్, అనిల్‌కుమార్, నజీర్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

వినాయక చవితి శుభాకాంక్షలు

వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ ఆకాంక్షించారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనలో నగర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

నగర పరిశుభ్రత మనందరి బాధ్యత

- మేయర్ బీవై రామయ్య
- నగరంలో స్వచ్ఛత హీ సేవా ర్యాలీ



ర్యాలీలో మాట్లాడుతున్న మేయర్ బీవై రామయ్య, చిత్రంలో నగరపాలక కమిషనర్ భార్గవ్‌తేజ

కర్నూలు (టౌన్): నగర పరిశుభ్రత మనందరి బాధ్యత అని నగర మేయర్ బీవై రామయ్య అన్నారు. ఆదివారం మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని చెత్త రహిత దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా నగరంలో ర్యాలీ నిర్వహించారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కొండారెడ్డి బురుజు వద్ద గాంధీ విగ్రహానికి నగరపాలక కమిషనర్ భార్గవ్‌తేజతో కలిసి మేయర్ పూలమాలలు వేశారు. అలాగే వినాయక్ ఘాట్ ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించారు. పరిసరాల ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భగా మేయర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత స్వచ్ఛత కార్యక్రమాలు, ప్లాస్టిక్ నిర్మూలన, స్వచ్ఛ సర్వేక్షణ్, తడిచెత్త, పొడిచెత్త వేరు చేయడంపై పెద్ద ఎత్తున్న ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, విద్యార్థినీ, విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహిస్తుందన్నారు. ఐదేళ్ల క్రితంతో పోల్చితే కర్నూలు నగరంలో స్వచ్ఛత మెరుగుపడిందన్నారు. చెత్త దిబ్బలు లేకుండా ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేయడంతో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. పరిశుభ్రత నగరాల్లో కర్నూలు నగరాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలబెట్టడమే తమ లక్ష్యమన్నారు. కమిషనర్ భార్గవ్‌తేజ మాట్లాడుతూ మన నగరాన్ని మనం శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. అందరం కలిసికట్టుగా చెత్తపై సమరం చేస్తేనే స్వచ్ఛ నగరం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో కర్నూలు అంబాసిడర్ ఇండియన్ సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణి కళ్యాణి, నగరపాలక ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి, శానిటేషన్ సూపర్‌వైజర్ నాగరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ యంత్రాలకు సీళ్లు తప్పనిసరి

కర్నూలు (న్యూసిటీ) : వ్యాపారులు ఎలక్ట్రానిక్ తూనిక యంత్రాలకు తప్పనిసరిగా సీళ్లు వేయించుకోవాలని తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ పీవీఎం పరమేశ్వర కుమార్ తెలిపారు. ఆదివారం కర్నూలు పాతబస్టాండ్, సీక్యాంప్ ప్రాంతాల్లోని దుకాణాల్లో ఎలక్ట్రానిక్ కాటాలను పరిశీలించారు.

'నా జీవన ప్రస్థానం -ఆత్మ కథ' పుస్తకావిష్కరణ

కర్నూలు కల్చరల్: సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత డాక్టర్ ఎస్.జి.ఎమ్. సుభాన్ రచించిన 'నా జీవన ప్రస్థానం - ఆత్మ కథ' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆదివారం సీక్యాంప్ టీజీవీ కళాక్షేత్రంలో ఆ క్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య పుస్తకావిష్కరించి మాట్లాడారు. సాహితీ స్రవంతి నగర అధ్యక్షుడు ఆవుల చక్రపాణి యాదవ్ పుస్తక సమీక్ష చేశారు. సమితి రాష్ట్ర అధ్యక్షుడు కెంగార మోహన్ ప్రధాన వక్తగా హాజరై ప్రసంగించారు. వ్యక్తిత్వ వికాసానికి అద్దం పట్టే నేటి తరానికి స్ఫూర్తినిచ్చే రచనగా నా జీవన ప్రస్థానం - ఆత్మకథ అన్నారు. సమాజాన్ని చైతన్యం చేసే రచనలు రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజానాట్య మండలి ఉపాధ్యక్షుడు బసవరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హైకోర్టు రిజిస్ట్రార్ వై.క్రిష్ణవర్ధన్‌రెడ్డి, ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ జయప్రకాష్, అన్నమయ్య జిల్లా సోషల్ వెల్ఫేర్ డీడీ జాకీర్ హుసేన్, కర్నూలు మెడికల్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ రావు, రంగస్థల నటులు గుర్రపుసాల అంకయ్య, వి.వి.రమణారెడ్డి, హనుమంతరాయ చౌదరి, విశ్రాంత తహసీల్దార్లు సయ్యద్‌రోషన్ అలీ, అజయ్ కుమార్, కవులు రచయితలు అజీజ్, చౌశా, పార్వతయ్య, తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు, సాహితీ వేత్తలు

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

కర్నూలు(హాస్పిటల్): నగరంలోని ఈద్గా సమీపంలో హర్షత్ ఆర్కేడ్‌లో ఆదివారం ఆధ్యా హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మెడిపల్స్ బ్లడ్ సెంటర్‌ను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ బీవై. రామయ్య, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, కేడీసీసీ బ్యాంక్ చైర్‌పర్సన్ ఎస్వీ మనోహరి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరార్థులకు ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆదుకోవాలని సూచించారు. బ్లడ్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ సూర్యసేనరెడ్డి, డాక్టర్ కావ్య మేఘన, సి. జగన్ మాట్లాడుతూ రక్తహీనతతో జరుగుతున్న మరణాలను తగ్గించే విధంగా ఈ బ్లడ్ సెంటర్ కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సొసైటీ ట్రెజరర్ మల్లికార్జున, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి తెర్నేకల్ సురేందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



బ్లడ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న పాణ్యం ఎమ్మెల్యే కాటసాని, నిర్వాహకులు

వైఎస్ఆర్‌సీపీలో విశ్వకర్మలకు ప్రాధాన్యత

- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బీవై రామయ్య
- వైఎస్ఆర్‌సీపీ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

కర్నూలు(సెంట్రల్): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో విశ్వకర్మలకు అత్యంత ప్రాధాన్యత ఉందని, అందులో భాగంగా విశ్వకర్మ జయంతిని సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అధికారికంగా నిర్వహించేందుకు ఆదేశాలు ఇచ్చారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, నగర మేయర్ బీవై రామయ్య అన్నారు. ఆదివారం శ్రీవిశ్వకర్మ విరాట్ జయంతి ఉత్సవాన్ని పార్టీ కార్యాలయంలో ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు. ముందుగా విశ్వకర్మ చిత్ర పటానికి మేయర్ బీవై రామయ్య, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.సుభాష్‌చంద్రబోస్, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు కటికే గౌతమ్, నల్లబోలు గోపాలురెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నగర అధ్యక్షురాలు సత్యనారాయణమ్మ, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ మద్దయ్య, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాటి పుల్లారెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మేయర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ..విశ్వకర్మ జయంతిని తొలిసారి అధికారికంగా నిర్వహించేందుకు ఆదేశాలు ఇచ్చిన సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఆయన ఆశయ సాధన కోసం వైఎస్ఆర్‌సీపీ కట్టుబడి ఉందని, విశ్వకర్మలను రాజకీయంగా గుర్తించిన తొలి పార్టీ తమదేనని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు రైల్వే ప్రసాదు, డీకే రాజశేఖర్, యూనస్, అనుమంతరెడ్డితో పాటు పెద్ద ఎత్తున విశ్వకర్మలు పాల్గొన్నారు.



విశ్వకర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మేయర్ బీవై రామయ్య, ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, నాయకులు

గణేష్ ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

కర్నూలు కల్చరల్: స్థానిక బుధవార పేట శ్రీ లక్ష్మీ గణేష్ నగర బృందం 37వ గణేష్ మహోత్సవాలను ఎద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు సమితి ప్రతినిధి ఈపూరి సుబ్రహ్మణ్యం పేర్కొనారు. ఉత్సవాలు జరిగే తొమ్మిది రోజుల పాటు రోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చిత్రలేఖనం, శోక్లాలు, దేశ భక్తి పాటల పోటీలు, మహిళలకు మ్యూజికల్ చైర్స్, సంప్రదాయ వస్త్ర ధారణ, వ్యాసరచన పోటీలు,, శివాజీ మహరాజ్ పట్టాభిషేక సన్నివేశాల ప్రదర్శన, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం అందుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఆర్ఆర్ ఆస్పత్రి అధినేత డాక్టర్ బాల మద్దయ్య, సమితి సభ్యులు నాగరాజు, నరేంద్రబాబు, హరినాథ్ గౌడ్, సాయి, గోవర్ధన్, శేఖర్, నందు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు వాహనాల పట్టివేత

కర్నూలు (న్యూసిటీ) : అక్రమంగా మట్టి తరలిస్తున్న నాలుగు వాహనాలను పట్టుకున్నట్లు జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ శనివారం రాత్రి బెంగుళూరు హైవేలో తనిఖీ చేసి అనుమతులు లేకుండా గ్రావెల్ తీసుకెళ్తున్న నాలుగు వాహనాలను సీజ్ చేశామని చెప్పారు.

24న ఏపీ రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం

కర్నూలు(సెంట్రల్) : ఏపీ రైతు సంఘం జిల్లా కౌన్సిల్ విస్తృత స్థాయి సమావేశాన్ని ఈనెల 24వ తేదీన నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లాకార్యదర్శి కె.జగన్నాథం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఎమ్మిగనూరులో జరిగే ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య హాజరవుతారని వెల్లడించారు.

కులం పేరుతో దూషించారని ఫిర్యాదు

కర్నూలు (టౌన్): రిమాండ్ ఖైదీగా జైలులో ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఓ మహిళ కులం పేరుతో దూషించిందని రజక సంఘం నాయకులు వాడాల నాగరాజు, ఆంజనేయులు, భారతి ఆదివారం నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఏబీఎన్ చానల్ నిర్వహించిన లైవ్ కార్యక్రమంలో ఓ మహిళ చాకలి వేదవలు అంటూ కులం పేరుతో దూషించారని చెప్పారు. ఆమెపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సీఐ శంకరయ్యను కోరారు.

క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలపై పోరాటం

కర్నూలు(సెంట్రల్) : ఏపీ క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం చేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండీ అంజబాబు, సీఐటీయూ ఓల్డ్ సిటీ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు తెలిపారు. ఆదివారం ఆ యూనియన్ ఆధ్వర్యంలో పున్నమి గెస్టు హౌస్ నుంచి సీతారామనగర్, కొత్తబస్టాండ్ వరకు, అక్కడి నుంచి సుందరయ్య భవన్ వరకు వచ్చి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అగ్రిమెంట్ ప్రకారం డ్రైవర్‌కు జీతం రూ.18,500 ఇవ్వాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, వీక్లీ ఆఫ్ వసతి కల్పించాలని, అక్రమంగా తొలగించిన వారిని విధుల్లోకి తిరిగి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సాయిబాబాకుమార్, వెంకటస్వామి పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సత్కారం

కర్నూలు (టౌన్) : జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన శ్రీనివాసులుకు పత్తికొండ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఘనంగా సత్కరించింది. ఆదివారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలోని యోగా హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ డైరెక్టర్ల సంఘం చీఫ్ ప్యాట్రన్ రామచంద్రరెడ్డి, జిల్లా అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరేశప్ప, చందునాయక్, రంగస్వామి, ప్రసాద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.